# పుర్షిణి

కథలు

## అపర్ణ మునుకుట్ల గునుపూడి



54వ ప్రచురణ

# ఘర్షణ

క థ లు

అపర్ణ మునుకుట్ల గునుపూడి

54వ ప్రచురణ

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా

హ్యూస్టన్ - టెక్సస్ & హైదరాబాద్, ఇండియా

ఘర్షణ (*కథలు*)

అపర్ణ మునుకుట్ల గునుపూడి (Palo Alto, CA, USA)

First Edition: October 2014
ISBN: 1-892408-46-5
Publication # 54
© Author

Cover Illustration: Bapu

Cover Design & Book Production
ramanajeevi@gmail.com

Published by:
Vanguri Foundation of America (Houston, TX)
Dr. Chitten Raju Vanguri (President)
P O Box 1948 Stafford, TX 77497
Phone: 832 594 9054
E-mail: vangurifoundation@gmail.com

For Copies: in North America:
Author: agunupudi@gmail.com
And
Vanguri Foundation of America (Publisher)
E-mail :vangurifoundation@gmail.com

For copies in India:
Vanguri Foundation of America (ramarajuvamsee@yahoo.co.in)
Hyderabad – 501 505, Phone: 98490 23852,
Navodaya Book House, Opp. Arya SamajMandir, BadiChowdi, Hyderbad

Price: Rs. 150 (India)
Tax Deductible Donation: US$ 25.00 (USA), U.S Federal tax ID: 76-0444238

# కథల వరుస


| | |
|---|---|
| పువ్వుల జడ | 1 |
| సంగీతమే వర సుఖ దాయిని | 6 |
| పరిచయ హస్తం | 12 |
| పారాయణ-ఆచరణ | 17 |
| కాల చక్రం | 20 |
| ఏమని పొగడుదురా | 25 |
| కొండలలో నెలకొన్న | 29 |
| హృదయ కమలం | 34 |
| తులసి జగజ్జనని | 38 |
| రావణో బ్రహ్మ | 41 |
| ఏకాశి దేముడా కోటిదండాలు | 45 |
| ఎప్పటికెయ్యది ప్రస్థుతం | 48 |
| సుబ్బిశెట్టి-సూపర్ సైజు | 52 |
| పంచేంద్రియముల పరమ శత్రువు | 57 |
| కళల నేర్చినా | 62 |
| ఏడు పాయలు | 65 |
| లోకరీతి | 70 |
| భక్తి-జ్ఞప్తి | 78 |
| కొలువై ఉన్నారే | 82 |
| భాషా సంస్కృతి | 87 |
| జాతక చక్రం | 90 |
| చల్లా చెయ్‌వే గొల్లాభామా | 96 |
| వ్రతం చెడ్డా | 100 |
| ఘర్షణ | 104 |
| ఉల్క వేదాంతం | 108 |
| పరధర్మ పరిగ్రహం | 113 |
| పెద్దవాళ్ళ మాట | 117 |
| గంగా? గౌరా? | 122 |
| కాలభైరవ కథనం | 127 |
| లక్ష్మణరేఖ | 131 |

# పువ్వుల జడ

పెద్ద క్లాసులకి వచ్చిన మంజుల స్కూలు నుంచి ఉత్తరం వచ్చింది. ఏమిటి అయ్యుంటుందా అని తల్లి శ్యామల తెరిచి చూస్తే స్కూల్లో కౌన్సిలింగ్ సర్వీసెస్ ఉన్నాయి. పిల్లను తీసుకుని కౌన్సిలర్‌ని చూడమని, ఫలాన తేదీకి రమ్మని ఉంది.

పిల్ల గురించి కౌన్సిలింగ్ ఏమిటి? కూతురు ఏం కొంప ముంచిందో అనుకుంటూ భర్త రాజుతో చెప్పింది. రమ్మన్నారు కనక వెళ్ళడమే అన్నాడు రాజు. కౌన్సిలింగ్ అనగానే కొంచెం ఖంగారు కలగడం వల్ల ఆ రోజు కోసం కాస్త ఆదుర్దాగా ఎదురు చూసింది. ఎదురు చూసిన రోజు రానే వచ్చింది.

ముగ్గురూ కలిసి స్కూలుకి వెళ్ళేరు. ఏం చెబుతుందో అనుకుంటూ మిస్ మార్షల్‌ని కలిశారు. పరిచయాలు అయ్యేక ఆవిడ మెల్లగా పదమూడేళ్ళనించి పదహారేళ్ళ వయసు పిల్లలని ఎలా పెంచాలి, వాళ్ళు ఎలాంటి ఇబ్బందులని ఎదుర్కొంటారు, అబ్బాయిల గురించి, వాళ్ళ ప్రేమల గురించి, వాళ్ళ మనసులో ఏముందో, ఎలా తెలుసుకోవాలో, వాళ్ళతో ఎలాగ మాట్లాడాలో, ఆ మాట్లాడడంలో సంబంధాలు తెగిపోకుండా ఎలా ఉంచుకోవాలో వివరంగా చెప్పింది.

ఆవిడ చెప్పినవన్నీ విని బయటకి వస్తూ ఉంటే, తన చిన్నప్పటి విషయాలు గుర్తొచ్చాయి.

* * *

తను స్కూలునించి ఇంటికి వచ్చేటప్పటికి ఓ పన్నెండేళ్ళ పిల్ల అమ్మ దగ్గరికి వచ్చి

“అత్తయ్యగారు, రేపు నాకు పువ్వుల జడ వెయ్యరూ? ఏం పువ్వులు కావాలో చెబుతే రేపు మా నాన్న తెచ్చిపెడతానన్నారు” ప్రాధేయపడుతూ అంటోంది.

“ఇప్పుడు పువ్వుల జడ ఎందుకే పావని?” అడిగింది, అమ్మ.

“మరేమో మొన్న గుడికి వెళితే అక్కడ ఒక అమ్మాయి వేసుకుని కనిపించింది. నేనేమో మా అమ్మని నాకు కూడా వెయ్యమని అడిగేను. అమ్మేమో మన పేటలో ఎవరికి పువ్వుల జడ కావాలన్నా కమలత్తయ్య గారే వెయ్యాలి. ఆవిడకి ఎపుడు వీలో

కనుక్కో, అప్పుడు ఏం కావాలో అడిగి నాన్నని తెమ్మందాం అన్నది. అందుకని మిమ్మల్ని అడుగుతున్నాను" అంది పావని.

"అదా సంగతి, సరే ఇప్పుడు నీకేం జడ కావాలనుకుంటున్నావు?" పిల్ల జడలకేసి చూస్తూ అడిగింది అమ్మ.

పావని తడుముకోకుండా "మల్లెపువ్వుల జడ కావా"లంది.

"అబ్బో! మల్లెల జడే, మల్లెలంటే వేసంకాలం అయితే మంచి జడ మల్లెలు దొరుకుతాయి. ఇప్పుడు ఆశ్వీజ మాసం వచ్చిందికదా. చామంతులయితే బాగుంటాయి" అన్నది అమ్మ.

"ఓ ఆలాగే, చామంతులు తెమ్మని మా నాన్నకి చెప్పనా!" సంతోషంగా అంది పావని.

"ఆగు పిల్లా, మామూలు చామంతులు కాదు. ఒకటిన్నర శేరు నక్షత్ర చామంతులు తెమ్మని చెప్పు. చామంతులకి మాచిపత్రి ఆకులు అందంగా ఉంటాయి. వాటి సువాసన చక్కగా జుట్టుకి పడుతుంది. అవో గుప్పెడు తీసుకుని రమ్మను. స్కూలు అవంగానే వచ్చేయి. జడగంటలు ఉన్నాయా?"

"ఉన్నాయండి."

"అయితే అవి పట్టుకుని మరీ రా" అంటూ లోపలికి వెళ్ళిపోయింది.

పావని వాళ్ళమ్మగారు చెప్పినట్టు ఊళ్ళో ఎవరికి పువ్వుల జడ కావాలన్నా మా అమ్మ దగ్గరకే వచ్చేస్తారు. అమ్మకి పిల్లలకి పువ్వులజడలు వెయ్యడం మహా సరదా. ఆ పువ్వుల జడ సరంజామా అంతా ఒక బుట్టలో జాగ్రత్తగా పెట్టి అటక మీద పెట్టుకుంది. ఎవరికైనా జడ గంటలు లేనివాళ్ళకోసం ఒక ఉమాగోల్డ్ జడ గంటలు, బారుగా జుట్టులేని వాళ్ళ కోసం రెండు సైజుల్లో సవరాలు, రంగు రంగుల దారాలు, పెద్ద సూదులు తనే కొనుక్కుని పెట్టుకుంది.

మర్నాడు అనుకున్నట్టు పావని పువ్వులూ, జడగంటలూ, అన్నీ తీసుకుని వచ్చింది. నాకు పనేం లేకపోతే అమ్మకి సాయం చెయ్యమనేది. పదేళ్ళ పిల్లని, నాకేం పనుంటుంది? కనక, అమ్మకి నేనే ఎప్పుడూ సహాయకురాలిని. పువ్వులకి సమానంగా తొడిమలు తుంపడం, వాటిని సైజు వారీగా పెట్టడం, అలాంటి పనులు చేసేదాన్ని. అమ్మ పనులన్నీ ముగించేసుకుని తయారుగా ఉంది. పావని రాగానే

"పావని పువ్వులన్నీ ఇక్కడ పెట్టి పెరట్లోకి వెళ్ళి కాళ్ళూ చేతులూ, మొహం కడుక్కుని రామ్మా" అంటూ "శ్యామలా పావనికి పెరట్లో స్నానాలగది చూపించవే" అని నన్ను పంపించింది.

పావని రాగానే "ఇలా వచ్చి కూచో, ఓ గంట పడుతుందమ్మా, బుద్ధిగా కూచుంటావా" అంది అమ్మ. అలాగేనన్నట్టు తలూపింది, పావని.

ముందు జడ వెయ్యడానికి తల దువ్వుతూ స్కూల్లో ఎలా చదువుతున్నావూ" అని అడిగింది.

"బాగానే చదువుతున్నానండీ."

"బాగా అంటే ఏమిటి? సరిగ్గా చెప్పు. నీకేమిటి ఇష్టం?"

"నాకు సాంఘీకం, తెలుగు చాలా ఇష్టం అత్తయ్యగారూ."

"ఇష్టం అంటే ఏం లాభం? పరీక్షల్లో మంచి మార్కులు వస్తున్నాయా?"

"ఆ రెండిట్లలో నాకే ఫష్టు మార్కులండీ." అంది.

"మరి మిగతావేం చేద్దాం?" నవ్వుతూ అంది అమ్మ.

"మిగతావాట్లల్లో విశాలాక్షి అని ఒక అమ్మాయికి వస్తాయి. దానికి ఇంగ్లీషులో ఫష్టు మార్కు వచ్చిందని ఎంత గీరో" అంది. జడ వేస్తోంది కనక అమ్మకి పావని మొహంలో భావం కనిపించడం లేదు.

"గీరంటే ఏమిటి పావని?"

"గీరంటే తెలీదాండీ అత్తయ్యగారూ? తనే అందరికన్నా తెలివైనదని అనుకుంటుంది. ఆటలాడుకుంటే అందరూ తను చెప్పినట్టే ఆడాలి. తను చేసింది ఇంకెవ్వరూ చెయ్యకూడదు."

"మరి నువ్వేం చేస్తావు? నీకూ ఫష్టు మార్కులు వస్తున్నాయిగదా"

"నాతో సరిగ్గా మాట్లాడదు. నా స్నేహితురాళ్ళందరినీ నాతో మాట్లాడనివ్వకుండా చేస్తోందండీ. నేను వాళ్ళ దగ్గరికి వెళితే వాళ్ళలో వాళ్ళు ఏదో మాట్లాడుకుని నా వైపు చూసి గేలి చేసినట్టు నవ్వుకుంటున్నారు. నాకు ఏడుపు వచ్చినంత పనయ్యిందండి" అంది ఉక్రోషంగా.

'మరి వెళ్ళి ఎందుకని అడగక పోయేవా?"

"ఏమో నాకు భయం అత్తయ్యగారూ."

"నీకేం భయం పావని? లక్షణంగా ఉన్నావు. సుభ్రంగా తెలివి తేటలున్నాయి. నిన్ను ఎగతాళి చేస్తే వాళ్ళకే నష్టం కాని వాళ్ళు నిన్నేంచేస్తారు. ఏమైనా చేస్తే పంతులుగారున్నారు. వాళ్ళు కాకపోతే మరొకళ్ళు లేరా? వాళ్ళ మాటలు, చేష్టలు పట్టించుకోక. నువ్వు నీ పని చేసుకుని రా. నువ్వు బుద్ధిగా చదువుకోమ్మా."

"కాదు అత్తయ్యగారు. వాళ్లందరికి చాలా తెలుసట. నేనేమో చిన్నపిల్లనిట. నాకేం తెలీదన్నట్టు మాట్లాడుతారు. క్రితం పరీక్షల్లో హిందీలో, సైన్సులో కూడా నాకే ఫష్టు మార్కులు వచ్చేయి. ఒక్క ఇంగ్లీషులోనే రెండు మార్కులు పోయేయి."

పిల్ల చెప్పడం చూస్తే అమ్మకేదో అర్థం అయినట్లు, "ఆ పిల్లలంతా ఎంత పొడుగున్నారు పావని," అనడిగింది.

"నాకంటే పొడుగే ఉంటారు."

"చూడమ్మా పావని, ఈ వయసులో ఒక్కొక్కళ్ళూ ఒక్కక్కలా ఎదుగుతారు. వాళ్ళు నీకంటే పొడుగ్గా ఉన్నారని చాలా ఎదిగేం అనుకుంటున్నారు. వాళ్ళ మాటలు, చేష్టలు పట్టించుకోకు"

అంటూ పావనితో ఏవో కబుర్లు చెబుతూనే జడ కుట్టడం ముగించింది.

ఇంతమందికి ఇన్ని పూల జడలు వేసే అమ్మ దగ్గర నిలువుటద్దం లేకుండా ఉంటుందా?

జడ ముచ్చటగా కుదిరిందే, పద అద్దంలో చూద్దుగాని అంటూ తలుపుకి అద్దం బిగించి ఉన్న చెక్క బీరువా దగ్గరకి తీసుకెళ్ళి జడ వేపు దానికేసి నించోబెట్టి, చిన్న అద్దం పిల్ల చేతికిచ్చి "చూడు, నచ్చిందా" అంది అమ్మ. పావని మురిసిపోతూ బాగుందన్నట్లు తల ఊపింది. "కుందనపు బొమ్మలా ఉన్నావు. వెళ్ళి మీ అమ్మ, నాన్నకి చూపించి తర్వాత ఆడుకో" అన్నది అమ్మ. అలాగేనంటూ అక్కడినుంచి తన సంచీ అవీ తీసుకుని బయలుదేరింది పావని.

ఇది జరిగిన కొన్ని రోజులకి కృష్ణవేణి "పిన్నీ, మా యింటికి మా అత్తయ్యా వాళ్ళూ వచ్చేరు. అత్తయ్య వాళ్ళ ఊళ్ళో మొగలిపూలు  విరివిగా దొరుకుతాయట. కొన్ని పట్టుకొచ్చింది. నాకు మొగలి జడ వెయ్యరూ?" అంటూ వచ్చింది. కృష్ణవేణికి పద్దెనిమిదేళ్ళు పైనే ఉంటాయి. రెండిళ్ళవతల ఉండే ప్రసాదరావుగారి అమ్మాయి. చిన్నప్పటి నుంచీ పిన్నీ, పిన్నీ అంటూ వెనకాలే తిరగడం కమలకి అలవాటే. పిల్ల పలచగా, జడ బారుగా ఉంటుంది. "తప్పకుండా!" అంటూ "చుట్టాలెప్పుడు వచ్చేరే కృష్ణవేణీ?" అంది అమ్మ.

"ఇవాళ పొద్దున్న రైలుకి దిగేరు పిన్నీ"

"ఇవాళేనా! అయితే ఫరవాలేదు. పువ్వులు రేపటిదాకా ఉంటాయి. రేపు మధ్యాహ్నంగా వేస్తాను. సరేనా! పువ్వులకి తడిగుడ్డ చుట్టి చల్లని ప్రదేశంలో పెట్టు" అంది. "సరే పిన్నీ" అంటూ వెళ్లిపోయింది.

మర్నాడు జడ వేస్తూ "కృష్ణవేణీ, ఉట్టి మొగలిపూలేనా లేక మొగలిపువ్వంటి మొగుణ్ణి కూడా తెచ్చిందే మీ అత్త?"

ముందు కొంచెం సిగ్గుపడ్డా రెండు నిముషాలయ్యాక మాట్లాడ్డం మొదలెట్టి

"మా అత్తయ్యకేమో నన్ను కోడలిగా చేసుకోవాలనే ఉంది. కాని..."

"ఊ.. అయితే మరేమిటాలస్యం?"

"ఊహూ! మానాన్నకి ఇష్టం లేదు"

"ఎందుకట!"

"ఏమో మరి. నన్ను వాళ్ళింటికిస్తే, కోరి కష్టాల్లోకి తోసినట్టే, అంటుంటారు"

"మీ నాన్న సంగతి సరే. నీ సంగతి చెప్పు. నీకు మీ బావని చేసుకోవాలనుందా!"

"....."

"ఏం పిల్లా! జవాబు రాదేం? మీ బావంటే నీకు ఇష్టమేనా?"

"ఇష్టమే. కాని మా నాన్న చెప్పినట్టు మా అత్తయ్య బాధలు పెడితే?"

"మీ అత్తయ్యని వదిలేయ్. మీ బావ ఏవంటాడూ!"

"బావకి నేనంటే పంచ ప్రాణాలు"

"మరి నువ్వూ మీ బావా మాట్లాడుకున్నారా?"

"ఆఁ.. బావేమో 'అత్తయ్యకి నేనంటే ఇష్టం. మీ నాన్నని నువ్వు ఒప్పిస్తే, ఒక వేళ అత్తయ్య తర్వాత ఏదైనా ఇబ్బంది పెట్టినా మనిద్దరం కలిసి ఎదుర్కోవచ్చును', అంటాడు. నాన్నని ఒప్పించి చేసుకుని, ఆ తర్వాత బాధపడితే ఎలాగా అనీ ఉంది. ఏం చెయ్యాలో తెలీడం లేదు."

"తర్వాత కష్టాలు వస్తాయని ఎందుకనుకుంటున్నావు. నీకు మంచి మనసుంటే అంతా మంచే జరుగుతుంది కృష్ణవేణీ. నువ్వు చిన్న పిల్లవి కావుగా. నీకూ వ్యక్తిత్వం ఉంది. స్వంతంగా ఆలోచించగలవు.ఇప్పుడు ఉన్న పరిస్థితులకి నీకు సమంజసమనిపించిన నిర్ణయం తీసుకుంటావు. ఆపైన భగవంతుడున్నాడు. ఒకటి మాత్రం గుర్తుంచుకో. ఒక నిర్ణయానికి వచ్చేక దానిమీద స్థిరంగా ఉండాలి. అటువంటి గుణాలు కలిగినవాడు కనకే శ్రీరాముడు దేవుడయ్యేడు. నువ్వు మళ్ళీ కనక మనసు మార్చుకున్నావంటే నీకు నువ్వే కోరి ఇబ్బందులు తెచ్చుకున్నట్టే. నీ నిర్ణయానికి దృఢంగా కట్టుబడి ఉన్నావంటే బయటవాళ్లెవరూ నిన్ను ఇబ్బంది పెట్టలేరు. దాంతో వచ్చే కష్టనిష్టూరాలకి తట్టుకోగల శక్తి నీకే వస్తుంది. అరే! మాటల్లోనే జడ అయిపోయింది. మొగలి జడ రెండు మూడు రోజులదాకా బాగా ఉంటుంది. నువ్వు విప్పకుండా ఉంచుకున్నావంటే, ఆ వాసన జుట్టుకి పట్టి, వారం పది రోజులదాకా ఘుమఘుమలాడుతుంది. అంత లోపల మీ బావ మళ్ళీ బోలెడు పూలు తెస్తాడేమో!"

"పో పిన్నీ" అని సిగ్గుపడుతూ అంది కృష్ణవేణి.

'ఆ అలాగే. ఎవరు పోతారో తొందరలోనే తెలుస్తుందిలే" చిలిపిగా చూస్తూ అంది అమ్మ.

❊ ❊ ❊

అప్పటి మధురమైన రోజులు తలచుకుంటూ ఈ నాడు పదిహేనేళ్ల వయసొచ్చిన తన కూతురుకి జడ వేయించుకునేంత జుట్టూ లేదు, ఆప్యాయంగా పువ్వులజడ వేసేవాళ్ళూ లేరని వాపోయింది శ్యామల.

❊

*సుజనరంజని ప్రత్యేక సంచిక, 2007*

# End of Preview.

# Rest of the book can be read @

http://kinige.com/book/Gharshana+Kathalu

* * *